మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# నేటి పిల్లలే రేపటి దేశ పౌరులు : కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, నవంబరు 14 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిమళపురంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరై భారత తొలి ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ నేటి పిల్లలే రేపటి దేశ పౌరులు అని పేర్కొంటూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, ఇతర ప్రతిభా రంగాల్లో కూడా ముందంజ వేయాలని సూచించారు. చదువు మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి కలిగి ఉందని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువులో రాణించాలని ఆమె సలహా ఇచ్చారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో యంగ్ ఒరేటర్స్ క్లబ్ యోగ మిడ్ ఇయర్ షోకేస్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందులో విద్యార్థులు చిత్ర వివరణ /చిత్రం ఆధారంగా మాట్లాడటం చూపించి చెప్పడం పాత్రాభినయంవంటి కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అలోకిత్ ఫౌండేషన్ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు నమస్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదాం!

- నవీన్ యాదవ్ గెలుపుతో మన కష్టం ఫలించింది
- ప్రజాపాలనపై విశ్వాసం ఉంచిన జూబ్లీహిల్స్ ఓటర్లు
- పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, నవంబరు 14 ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కొల్లాపూర్ నాయకులు క్రమశిక్షణతో సమష్టిగా కృషి చేసి కాంగ్రెస్‌ని విజయతీరాలకు చేర్చారని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కొల్లాపూర్ నియోజకవర్గం నాయకులు ఎంతో శ్రమకోర్చి ఎర్రగడ్డ డివిజన్‌లో మొక్కవోని దీక్షతో పార్టీ విజయానికి పాటుపడ్డారని కొనియాడారు. కొల్లాపూర్ నాయకులు, కార్యకర్తల సహకారం మరువలేనిదన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం ఈ విజయాన్ని శాశ్వతం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పార్టీ కుటుంబం లాంటిదన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. బీఆర్ఎస్ హాయంలో పదేళ్ల పాటు రాక్షస పాలన సాగిందన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ నాయకులు నిర్వీర్యం చేశారన్నారు. ముఖ్యంగా ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం వెనుకబడి పోయిందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తూనే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్ని ఆర్థిక అవరోధాలు ఉన్నా ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయఢంకా మోగిద్దామనీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## విద్య ద్వారానే ప్రజల జీవితాల్లో వెలుగులు

- విద్యావ్యవస్థలో మార్పులు..
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త:** విద్య ద్వారానే పేద సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. 1.50 కోట్లతో అరబిందో ఫార్మసీ ఫౌండేషన్ నిర్మించిన వట్టెం జిల్లా పరిషత్ బాలుర పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రముఖులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యా అందించి పిల్లల బంగారు భవిష్యత్తు కల్పిస్తామన్నారు. విద్య వైద్య సదుపాయాల కల్పన కోసం తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్స్ కు దీటుగా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివించడం ద్వారా పేద సామాన్య మధ్య తరగతి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల సమస్యల -మిగతా4లో..

# మా బాధ్యత మరింత పెరిగింది

**ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే**
**జూబ్లీహిల్స్ విజయం ఆ పార్టీపై ఉన్న నమ్మకానికి ప్రతీక**
**ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిఎంఆర్**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే జీఎంఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14 ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఫలితాలు స్పష్టంగా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే కొనసాగుతున్నట్లు వెల్లడించాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25వేల భారీమెజారిటీతో ఘన విజయాన్ని సాధించడంతో పార్టీ కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈసందర్భంగా జిల్లాకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో డిసిసి కార్యాలయం నుంచి న్యూటన్ చౌరస్తా వరకు భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, “జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయం మా పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి ప్రతీక అని, ఈ విజయంతో మాపైన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరా బాద్‌ను ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో, మెరుగైన అవకాశాలతో కూడిన మహానగరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలకు ముఖ్యమంత్రి పథక రచన చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు అన్ని కూడా హైదరాబాద్‌కు వస్తున్నాయి. తద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తాం అని ఆయన చెప్పారు. సోషల్ మీడియా బలుపుతో, పేయిడ్ చానల్స్‌తో కాంగ్రెస్‌పై విషం కక్కినా, ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా ప్రజలు మోసపోరని మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు నిరూపించారని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీకి ఇప్పుడు ప్రజల్లో నమ్మకం లేదని జూబ్లీహిల్స్ తీర్పు స్పష్టంగా చెబుతోంది“ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. “ఈ ఉప ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని, ప్రభుత్వం ఎన్నికల సంఘానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇకపై ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రజల తీర్పు చూపిస్తోంది“ అని ఆయన స్పష్టం చేశారు. ఆ తరువాత దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, “బిఆర్ఎస్ ఎంత కుట్రలు చేసినా, ఎంత ప్రచారం చేసినా ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని, జూబ్లీహిల్స్ ఫలితం ఈవాస్తవాన్ని మరోసారి రుజువు చేసింది“ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, వినోద్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు సాయిబాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, ప్రవీణ్ కుమార్, టంకర కృష్ణయ్య యాదవ్, అవేజ్, సంజీవరెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలి, అర్షద్, కిషన్ నాయక్, పీర్ మహ్మద్ సాదిక్, లీడర్ రఘు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు నైపుణ్యాలూ ఉండాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి .. కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**



విద్యార్థులకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొని భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రు జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. బాలలు రేపటి బావి భారత పౌరులు అని కలెగ్టర్ అన్నారు. విద్యార్థులు బాగా చదవడంతో పాటు ఇతర నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల అభిరుచులు,ఆసక్తి అనుసరించి ఆయా అంశాల్లో ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. తొలుత విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని వారితో మాట్లాడించారు. పలువురు విద్యార్థులు తాము భవిష్యత్ లక్ష్యం కలెక్టర్‌గా భావించి వారితో మాట్లాడించారు. బాలల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహణ ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ వీక్షించారు.

**పెయింటింగ్, ఉపన్యాస పోటీలు**

ఆ తర్వాత విద్యార్థులు అందరూ పెయింటింగ్ కాంపిటీషన్, ఉపన్యాస పోటీలలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల తర్వాత భోజనం చేసి కుంగ్ ఫూ పాండా అనే యానిమేషన్ చిత్రాన్ని కేరింతలతో సమావేశ మందిరంలో విద్యార్థులందరూ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి వీక్షించి కేరింతలు కొట్టారు. అనంతరంగెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు అంద చేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లను క అంద చేశారు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

**పోటీలలో గెలుపొందిన విజేతల వివరాలు...**

డ్రాయింగ్ పోటీల విజేతలు 1. పి చరణ్, పదవ తరగతి, జిహెచ్ఎస్ హన్వాడ 2. సూర్య శంకర్ పదవ తరగతి పిజి ఎంఆర్ఎస్ బాయ్స్ వన్ మహబూబ్ నగర్ 3. బి దీపక్ కుమార్ పదవ తరగతి గవర్నమెంట్ హై స్కూల్ శాసబ్ గుట్ట

**ఉపన్యాస పోటీలో విజేతలు**

1. శ్రీ హర్షిని పదవ తరగతి బాలనగర్ గురుకులం 2. శివాని పదవ తరగతి బీపీహెచ్ఎస్ మహబూబ్‌నగర్ 3. ఈ శ్వేత 9వ తరగతి టి.జి ఎస్. డబ్ల్యూఎస్ రంగారెడ్డిగూడ



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్



సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

## జడ్చర్లలో ఏసీబీ రైడ్స్

**వనపర్తి సబ్ రిజిస్టర్ ఇంట్లో తనిఖీలు**

**నగదు, బంగారం పరిశీలన**

**జడ్చర్ల, నవంబరు 14 ప్రభాతవార్త:** జడ్చర్లలో ఏసిబి రైడ్స్ కలకలం సృష్టించాయి. జడ్చర్లలో నివాసం ఉంటున్న వనపర్తి సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో శుక్రవారం రాత్రి ఏసీబీ సోదాలు నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి వనపర్తిలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే జడ్చర్ల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో ఏసీబీ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎస్.కె జిలాని సబ్ రిజిస్టర్ ఇంట్లోని డాక్యుమెంట్లను నగలు, నగదును పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏసీబీ సీఐ జిలాని మాట్లాడుతూ వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డీఎస్పీ ఆధ్వర్యంలో సోదాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే జడ్చర్ల పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ ఇంట్లో సోదాలు చేపడుతున్నామని ఏవైనా అక్రమ డాక్యుమెంట్లు నగదు, నగలు ఉన్నట్లు గుర్తిస్తే ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

## నాగర్ కర్నూల్‌లో అల్పాజోలం విక్రయ ముఠా

**-నలుగురు అరెస్ట్ - 26.22 గ్రాముల నిషిద్ధ ద్రవ్యాలు స్వాధీనం**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,నవంబర్ 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిలో నిషేధిత మత్తుమందు ఆల్ఫాజోలం విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేసినట్లు నాగర్‌కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడిస్తూ నాగర్‌కర్నూల్ పట్టణ ఎస్ఐ కే.గోవర్ధన్‌కు శుక్రవారం మధ్యాహ్నం సుమారు 12-1 గంటల మధ్య కీలక సమాచారం అందిందని, ఉయ్యాలవాడ గోల్డెన్ కేఫ్ దాబా సమీపంలో కొందరు వ్యక్తులు నిషిద్ధ అల్ఫాజోలం కొనుగోలు-అమ్మకాలకు పాల్పడుతున్నారని పక్కా సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు అక్కడ ముందుగానే అప్రమత్తంగా ఉన్న కానిస్టేబుళ్ల సూచనలతో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు.పంచుల సమక్షంలో విచారణ నిర్వహించగా వంగ ఆంజనేయులు గౌడ్, గార్లపాటి పురుషోత్తం గౌడ్, సాయిరామ్, శివశంకర్‌లుగా గుర్తించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఆంజనేయులు గౌడ్ గతంలో నరేష్ గౌడ్ అనే వ్యక్తి వద్ద నుండి 50 గ్రాముల ఆల్ఫాజోలం దూలం కొనుగోలు చేసినట్టు తెలిపాడు. పురుషోత్తం గౌడ్ కూడా అతనితోనే 2 గ్రాములు తీసుకుని తన కల్లు దుకాణంలో మిశ్రమంగా అమ్ముతున్నట్టు అంగీకరించాడు. సాయి రామ్, శివశంకర్ గంజాయి లభించకపోవడంతో కూల్ డ్రింక్‌లో అల్పాజోలం కలిపి సేవించేందుకు కొనుగోలు చేయడానికి వచ్చారని విచారణలో వెల్లడించారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి మొత్తం 26.22 గ్రాముల నిషిద్ధ అల్పాజోలంను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఆంజనేయులు గౌడ్ మరియు పురుషోత్తం గౌడ్‌ల వద్ద నుండి రెండు సెల్‌ఫోన్లు కూడా సీజ్ చేశారు. నలుగురినీ అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్న వస్తువులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై గోవర్ధన్ తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## జంతు సంరక్షణ చట్టాల అమలుకు చర్యలు

- జంతువుల సంరక్షణ అందరి బాధ్యత
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

4

# వీ-హాబ్ ప్రోత్సాహంతో మరింత ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకోవాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వీ-హబ్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, మహిళలు మరింత లాభదాయకంగా వ్యాపారాల్లో రాణించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఎ) మరియు తెలంగాణ వీ-హబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్ మరియు వ్యాపారాభివృద్ధి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళా వ్యాపారస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో మహిళలు నిర్వహిస్తున్న చిరు వ్యాపారాలను విజయవంతమైన స్టార్టప్‌లుగా అభివృద్ధి చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మహిళలు వివిధ వస్తువులు ఆహార పదార్థాలకు సంబంధించిన తయారవుతున్న ప్రొడక్టులను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా మహిళలు తమ ప్రోడక్ట్‌తో ముందుకు రావాలని కోరారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం, వనరులు, మార్కెట్ అవకాశాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తుందని అవన్నీ అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా నిలదుక్కునేలా తమ వ్యాపార సంస్థలను ముందుకు కొనసాగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అంతకుముందు వీ-హబ్ నిర్వాహకులు మహిళలకు అందిస్తున్న వ్యాపార సముదాయాల అభిరుచులకు అనుగుణంగా మార్కెటింగ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మహిళా స్టార్టప్‌లను, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి వీ-హబ్ ద్వారా అందిస్తున్న సహాయ సహకారాలు, మహిళల వ్యాపార ఆలోచనలకు మార్గదర్శకం ఇవ్వడం, నిధుల కోసం పెట్టుబడిదారులతో కనెక్ట్ చేయడం, స్టార్టప్‌లకు అవసరమైన శిక్షణ, మెంటార్‌షిప్ అందించడం, మార్కెట్‌కు ఎలా చేరుకోవాలో, బ్రాండింగ్ ఎలా చేయాలో, గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక పథకాలు ఇంక్యుబేషన్ సపోర్ట్, బిజినెస్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌లు, గ్లోబల్ నెట్‌వర్కింగ్ తదితర అంశాలపై మహిళలకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతకుముందు వివిధ వ్యాపారాల్లో నిర్వహిస్తున్న మహిళలు తమ వ్యాపార ఆలోచనలను మార్కెటింగ్ తదితర అంశాలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, వీ-హబ్ మహిళ నైపుణ్య అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఊహా, డిఆర్డీఏ పిడి చిన్న ఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్, వివిధ శాఖల అధికారులు జిల్లాలోని మహిళా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ జీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి**



పెద్దాపూర్‌లో వార్షిక ప్రణాళికపై అవగాహన కల్పిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి

**ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త :** స్థానికంగా ఉపాధి పొందేందుకు ప్రభుత్వాలు చేపట్టిన మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకో వాలని ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారోజు ఉమాపతి ఆచార్యులు కోరారు. శుక్రవారం మండ లంలోని పెద్దాపూర్ గ్రామంలో రచ్చకట్ట వద్ద 2026,27 సంవత్సరం సంవత్సరం వార్షిక ప్రణాళికపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వచ్చే సంవత్సరం జరిగే చిన్న, సన్న కారు రైతులు భూమి చదును, వాలు కట్టలు, పండ్ల తోటలు, ఫారం పాండ్స్, పశువుల పాకాలు, చేపల చెరువులు వంటి పనులకు రైతులు తమ తమ పనుల కోసం దరఖాస్తులను స్థానికంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ మశయ్యకు పూర్తిచేసిన దరఖాస్తులను అందజేయాలని గ్రామస్తులకు, ఈజీఎస్ కూలీలకు సూచించారు. ఈ గ్రామసభలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మారోజు ఉమాపతి ఆచార్యులు, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ మశయ్య, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు హాజరయ్యారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త :** భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వాతంత్ర సమర యోధులు భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం మండలంలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాల విద్యార్థులు ఆట, పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు.

**తాడురులో.....** జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా మండలంలోని తాడూరు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. అంతకుముందు భారతదేశ తొలి ప్రధానమంత్రి భారతరత్న జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా, జిపిఒ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి చందు, అంగన్‌వాడి కార్యకర్తలు సరళ, హాసిని, జుమ్మా బీ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల హైస్కూల్ లో...**మండల కేంద్రమైన ఉప్పునుంతల పియం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం. జటాప్రోలు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, చంద్రశేఖర్, శ్యాంసుందర్ గౌడ్, రాజా వర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాసులు, పిడి రమేష్, కల్పన, శ్యామల గౌరీ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్ట్‌ల పంపిణీ



టై బెల్ట్‌లు ప్రధానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని సంజాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాస్మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై బెల్ట్స్ మరియు పాఠశాలకు స్టవ్ అందజేసినట్లు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శంకర్, దాత వెంకటేష్, హన్వాడ రాంరెడ్డిపల్లిల సహకారంతో విద్యార్థులందరికీ టై, బెల్ట్‌లు, వంట కోసం స్టవ్ అందించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అస్మ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, పాఠశాలకు స్టవ్ మరియు విద్యార్థులకు టె బెల్ట్‌లు ప్రధానం చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు శివ, ముత్యాలమ్మ, సువర్ణ, చెన్నమ్మ, శోభ, లక్ష్మీ ్మ, పార్వతమ్మ, శివలీల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మధుమేహ అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**నారాయణపేట, నవంబరు 14 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి హాస్పిటల్‌లో మధుమేహ రోగులకు ఉచిత అవగాహన సదస్సు నిర్వహించి వైద్యులు సూచనలు జాగ్రత్తలు వివరించారు. వ్యాయామం, యోగా, నడక, వాకింగ్ సరైన ఆహార నియమాలను పాటించడం ద్వారా మధుమేహాన్ని సమర్థంగా నియంత్రించవచ్చని వైద్యులు సూచించారు. మాంసాహారం, జంక్ ఫుడ్స్, స్వీట్స్, మద్యం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని మైదా, శెనగ పిండితో తయారయ్యే పదార్థాలు, అతిగా తియ్యటి పండ్లు తీసుకోవడం తగ్గించాలని సూచించారు. ప్రత్యేకంగా మధుమేహ రోగులు కాళ్లకు గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డా. గండె కార్తీక్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డా. వై. మల్లికార్జున్, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డా. ఆదిత్య గౌడ్, కోశాధికారి డా. గీత తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, నవంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, జూబ్లీహిల్స్ ఓటర్లు అభివృద్ధికే పట్టం కట్టారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపుతో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో అంబరాన్నంటిన సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలతో జైకాంగ్రెస్, జై నవీన్ యాదవ్, జై జిఎంఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం 2034 వరకు మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం సంతోషంగా ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, అంజన్ కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన రాజశేఖర్, కిషన్ రావు, దేవరకద్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

**మోగ్దుంపూర్‌లో ప్రత్యేక కార్యక్రమం**



బాలల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఊట్కూర్, నవంబరు 14 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల పరిధిలోని మోగ్దుంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఉత్సాహభరితంగా, అర్థవంతంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులతో సందడి నెలకొంది. విద్యార్థులు పాటలు, కవితలు, చిన్న నాటికలు ప్రదర్శించగా, ఉపాధ్యాయులు వారికి ప్రోత్సాహకరమైన మాటలతో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజ్ మాట్లాడుతూ, బాలల దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, పిల్లల హక్కులను గుర్తుచేసే రోజు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, రక్షణ మాత్రమే కాకుండా తమ ప్రతిభను వికసింపజేసుకునే అవకాశాలు అందాలి. నేటి బాలలను సురక్షి తంగా, విలువలతో పెంచితేనే రేపటి పౌరులు దేశానికి బలం అవుతారు" అని అన్నారు. పాఠశాలలో పిల్లల వ్యక్తిత్వాభివృద్ధికి అనుగుణంగా ఇంకా కొత్త కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు మహేష్, నర్మద, అపర్ణ, ప్రియాంక మాట్లాడుతూ చిన్నారుల సామాజిక, నైతిక, విద్యా విలువల వికాసానికి ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్యమ్మ పిల్లల సంక్షేమం కోసం తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు వరలక్షి ్మ, పద్మ చిన్నారుల్లో ఆరోగ్య అవగాహన, పోషకాహార ప్రాధాన్యంపై సూచనలు అందించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వారు ఆనందంగా బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

# ఉపాధి కూలీలకు ఈ-కేవైసీ తప్పనిసరి

**ప్రత్యేక యాప్‌లో ఆధార్-జాబ్ కార్డు వివరాలు నమోదు**

**ఉమ్మడి మండలంలో ముమ్మరంగా కొనసాగుతున్న ప్రక్రియ**

**మద్దూరు 88.5%, కొత్తపల్లి 86% పూర్తి**



ఈ కేవైసీ చేస్తున్న అధికారులు

**మద్దూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు, కొత్తపల్లి మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలకు ఈ-కేవైసీ నమోదు పనులు వేగంగా జరుగుతున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చర్యలు చేపట్టింది. ఈ చర్యలలో భాగంగా జాబ్ కార్డులు ఆధార్ కార్డులకు తప్పనిసరిగా అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇక మీదట ఆధార్-జాబ్ కార్డు లింక్ ఉన్న కూలీలకే ఉపాధి పనులు కేటాయించబడనున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్ఎంఎంఎస్) యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌లో కూలీలు రోజుకు రెండుసార్లు హాజరు నమోదు చేయాలి. పనికి వచ్చినప్పుడు ఒకసారి, పని పూర్తయిన తర్వాత మరోసారి ముఖచిత్రంతో హాజరు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా యాప్ ద్వారా హాజరు నమోదు చేసిన వారికే వేతనం అందుతుంది. ప్రస్తుతం ఈ యాప్‌లో ఈ-కేవైసీ వివరాలు నమోదు చేయడం తప్పనిసరి అయ్యింది. కూలీల ఆధార్, జాబ్ కార్డు వివరాలు నమోదు చేసిన తర్వాత వారి ముఖచిత్రాన్ని తీసి అప్‌లోడ్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తి చేసినవారికే భవిష్యత్తులో ఉపాధి పనులలో పాల్గొనే అర్హత ఉంటుంది. కూలీలను తమ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను సంప్రదించి తక్షణమే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. అక్రమార్కులకు చెక్ క్షేత్రస్థాయిలో కొంతమంది ఇష్టారీతిగా హాజరు నమోదు చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. పనికి హాజరు కాకుండా, ఇతరుల పేర్లతో హాజరు నమోదు చేసిన ఘటనలు సామాజిక తనిఖీల్లో బయటపడ్డాయి. ఈ అవకతవకలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కొత్త యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పుడు జీపీఎస్ ఆధారంగా యాప్ హాజరును ధృవీకరిస్తుంది. పని ప్రదేశం కాకుండా వేరే ప్రాంతం నుంచి ఫోటో అప్‌లోడ్ చేస్తే అది చెల్లదు.

**ఇప్పటికే ఎంత శాతం ఈ కేవైసీ పూర్తి....**

ఉమ్మడి మద్దూర్, కొత్తపల్లి మండలంలో మొత్తం 40 గ్రామాల పరిధిలో 12,432 మంది యాక్టివ్ కూలీలు ఉన్నారు. వీరిలో 10,912 మందికి ఇప్పటికే ఈ-కేవైసీ పూర్తయింది, ఇంకా 1,538 మందికి ఈ ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలో మద్దూరు మండలం 88.05 తో మొదటి స్థానంలో, కొత్తపల్లి మండలం 86.0 తో రెండవ స్థానంలో ఉన్నాయి.

**త్వరలో పూర్తి చేస్తాం...**

"ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ-కేవైసీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. కూలీలు అందుబాటులో లేని కొన్ని గ్రామాల్లో మాత్రమే ఆలస్యం జరుగుతోంది. మిగతావి త్వరలో పూర్తి చేస్తాం.

**ఎంపీడీవో రామన్న**

## ధాన్యం అప్పగింతలో ఎలాంటి జాప్యం జరగకూడదు

**తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు.. రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



రాఘవేంద్ర రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

వనపర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త : రైస్ మిల్లర్లు సీఎంఆర్ (మిల్లింగ్ చేసిన ధాన్యం) అప్పగింతలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం పెద్దమందడి మండలంలోని జగత్‌పల్లి, మనిగిళ్ళ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వనపర్తిలోని రాఘవేంద్ర రైస్ మిల్లును కూడా సందర్శించి మిల్లింగ్ పురోగతిని సమీక్షి ంచారు. కేంద్రాల ఇంఛార్జిలతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా, ధాన్యాన్ని సరిగ్గా తూకం వేయాలి తూకంలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రానికి వచ్చిన ప్రతి రైతు వివరాలను, ధాన్యం మొత్తాన్ని, చెల్లింపు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలి, పారదర్శకత పాటించాలి. ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు, తేమ శాతాన్ని ఖచ్చితంగా పరిశీలించిన తరువాతే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వింటా వేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రంలో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి. తద్వారా రాబోయే ధాన్యం నిల్వకు ఆటంకం కలగకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలి. అనంతరం వనపర్తిలోని రాఘవేంద్ర రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లు యజమాన్యానికి పలు సూచనలు చేశారు. రైతులకు నష్టం కలిగించకుండా ధాన్యాన్ని జాగ్రత్తగా దించుకోవాలన్నారు. మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు అదనపు శ్రామికులను (లేబర్‌ను) ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని (రైస్‌ను) ప్రభుత్వానికి తిరిగి ఇచ్చే ప్రక్రియ అయిన సీఎంఆర్‌ను త్వరగా పూర్తి చేసి, అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. సీఎంఆర్ అప్పగింతలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, అవకతవకలు జరగకుండా చూడాలని, రైతాంగానికి పూర్తిస్థాయిలో అండగా ఉండాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతో అడ్డాకుల మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**అడ్డాకుల, నవంబరు 14 ప్రభాతవార్త :** జూబ్లీ హిల్స్ విజయాన్ని ఆస్వాదిస్తూ మండల కేంద్రంలోని శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కందూరు నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అనడానికి ఈ ఎన్నికలు నిదర్శనం అని దాదాపు 25 వేల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారని కనీసం ఒక రౌండ్లో కూడా ఆధిక్యం కనబరచని టిఆర్ఎస్ పార్టీ మా అడ్డ అని చెప్పుకునే డివిజన్లో కూడా కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు. ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కు శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అధికారం కోసం అడ్డగోల కూతలు కూసే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఈ గెలుపు ఉత్సవంతో ప్రజాసేవలో మరింతగా ఉత్సాహంగా పనిచేస్తామని స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి జిల్లా కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షఫీ, మార్కెట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, దశరథ రెడ్డి, వేగనాద్, ప్రశాంత్, రాములు బుచ్చన్న గౌడ్, దామోదర్ రెడ్డి, నరేందర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం పట్ల అంత చిన్నచూపా?

**మార్కెట్ యార్డు ఆకస్మిక తనిఖీలో అదనపు కలెక్టర్**



మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

**నవాబుపేట, నవంబరు 14 ప్రభాతవార్త :** రైతులు కష్టపడి ఆరుగాలం పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్లో నిల్వచేసే రైతులకు మార్కెట్ యార్డుల్లో గాలికి వానకు రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మార్కెట్ యార్డ్ సిబ్బందికి కనిపించడం లేదా రైతుల ధాన్యం పట్ల అంత చిన్న చూపా అని సిబ్బందిపై జిల్లా అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో పైన రేకులు ఊడిపోయి ఉన్న షెడ్డును చూసి వెలుతురు వస్తున్న దృశ్యం చూసి కంగుతిన్న అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా ఆయన రైతులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనుకోకుండా వర్షం వస్తే ధాన్యం తడిసిపోదా అని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుంచి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా లేదా ధాన్యాన్ని తరలించే సదుపాయాలు ట్రాక్టర్లు గాని లారీలు గాని అందుబాటులో లేకపోవడంతో రవాణా సౌకర్యం అరకొరగా ఉన్నాయని కూడా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షి ంచి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు మార్కెట్ యార్డ్ సిబ్బంది, మండల అధికారి తహసిల్దార్ శ్రీనివాస్, మండల అధికారులు తదితరులు ఉన్నారు.

## పేరుకే బాలల దినోత్సవం, పిల్లల చదువులపై అలసత్వం

**నవాబుపేట, నవంబరు 14 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చదువులపై అలసత్వం వహిస్తూ ప్రభుత్వ విద్యాధికారులు బాలల దినోత్సవం జరుపుకోవడం, పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బంది పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. విద్యార్థుల సంఖ్యకు సరిపోయే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో ఉన్న ఉపాధ్యాయులను కూడా డిప్యుటేషన్ ట్రాన్స్ఫర్ లతో మహబూబ్‌నగర్ పట్టణానికి ఉపాధ్యాయుల సిబ్బంది వెళుతుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం పాఠశాలలు 9 హైస్కూళ్లు 53 ప్రైమరీ స్కూళ్లు, 8 అప్పర్ ప్రైమరీ స్కూళ్లు1 కేజీబీవీ స్కూల్లు ఉండగా స్కూళ్లలో దాదాపు 28 ఉపాధ్యాయ కొరత ఉండటంతో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో సబ్జెక్టులు వెనుకబడి విద్యార్థులు నష్టపోతున్నారు. విద్యార్థులకు చదువు పట్ల సక్రమంగా అవగాహన కలగడం లేదని విమర్శలు వస్తున్నాయి.

**ప్రశ్నార్థకంగా మారిన విద్యార్థుల భవిష్యత్తు...**

ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సక్రమంగా లేక విద్యార్థులు ఇబ్బంది పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామంటూ ప్రకటనలు ఇస్తూనే, విద్యార్థుల సంఖ్యకు సరిపోయే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులకు చదువు పట్ల సక్రమంగా అవగాహన కలగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామంటూ ప్రకటనలు ఇస్తూనే, విద్యార్థుల సంఖ్యకు సరిపోయే ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులకు చదువు పట్ల సక్రమంగా అవగాహన కలగడం లేదని విమర్శలు వస్తున్నాయి. చాలా పాఠశాలల్లో పోస్టులు ఖాళీగా ఉండటంతో మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ప్రభుత్వానికి ఎన్నోమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవించుకున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ విద్యాధికారులు నవాబుపేట మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై నిరక్ష్యం వహిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు లేక పాఠశాలలు ఎలా నిర్వహిస్తారు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉండటంతో సబ్జెక్ట్ టీచర్లు లేకపోవడంతో హైస్కూల్ విద్యార్థులు నానా తంటాలు పడాల్సి వస్తోందిని హిందీ, ఇంగ్లీష్, తెలుగు, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్ట్‌లు చెప్పే టీచర్లు తక్కువగా ఉండడంతో, విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లోనే చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని నవాబుపేట మండల పరిధిలోని లోకిరేవు గ్రామంలో బాల దినోత్సవంలో పాల్గొన్న యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులు లేకుండా చదువులు ఎలా సాగుతాయి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోయిన సంవత్సరం నుండి ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచిన ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే చాలా మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశం రోజురోజుకు ఎక్కువవుతోంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాల్సిన ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని ఆరోపణలున్నాయి.

## తిప్పాపూర్‌లో రెవెన్యూ సదస్సు

**ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త :** రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండలంలోని తిప్పా పూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గతంలో నిర్వహించిన భూభారతి చట్టంపై నిర్వహించిన గ్రామసభలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు అందరి ముందు సమీక్ష నిర్వహించారు. గతంలో వచ్చిన అర్జీలను వివరించి వెను వెంటనే పరిష్కరించేందుకు ఈ సదస్సు నిర్వహించినట్లు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్ గ్రామస్తులకు వివరించారు. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులు బలరాం నాయక్, జిపిఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్, సర్వేయర్ యశ్వంత్, భరత్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

**బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త:** నేటి పిల్లలే రేపటి నవ భారత నిర్మాతలు, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పనిచేద్దాం, బాలల శ్రేయస్సే లక్ష్యంగా దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుదాం అని ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి బాలల దినోత్సవంలో పాల్గొని కేక్ కట్ చేశారు. భారతదేశ తొలి ప్రధానిగా నెహ్రూ చేసిన సేవలను గుర్తు చేశారు. మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మిద్దె రాములు, మలిశెట్టి వెంకటస్వామి, అమృత్‌రెడ్డి, మాన్యనాయక్, రామ చందర్, శేఖర్, తిరుపతయ్య, నరేందర్ గౌడ్, ముక్తార్, ఈశ్వర్, నగేష్, వాల్యా, నజీర్, శ్రీను, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన బోనాసి పెద్ద సుబ్బయ్య (54) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్ శుక్రవారం పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో సైతం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట బోనాసిరాజు, జి.రాములు, జీవరత్నం, కృష్ణయ్య, గుంపాల లక్ష్మమ్మ, కరిగల్ల కురువమ్మ, సుజాత తదితరులు ఉన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుకి మొక్కు తీర్చుకున్న నాయకులు

**నవాబుపేట, నవంబరు 14 ప్రభాతవార్త :** మొన్న 20 రోజుల క్రితము మనపత్తేపూర్‌మైసమ్మ అమ్మావారికి జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవాలి అని పర్వతాపూర్ మైసమ్మ దేవికి మొక్కుకొని పూజచేసి పూలమాల తీసుకెళ్లి నవీన్ మెడలో వేసిన కాకర్లపహాడ్ తానేం రాజు, శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలలో విజయం సాధించడంతో పత్తేపూర్ మైసమ్మ అమ్మవారికి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మొక్కుతీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బంక వెంకటయ్య, ముంత నర్సిములు, కోట్ల రాజేష్, అంబదాస్ నాయక్, యూత్ అధ్యక్షులు నీలకంఠం, మర్కంటి నర్సిములు, రామ్ మర్కంటి, రాజు, మల్లేష్, కేశవ్, గుట్ట రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కల్వకుర్తిలో విజయోత్సవ సంబరాలు

**కల్వకుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల జూ బ్లీహిల్స్ ఓటర్లకు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రకాంత్ రెడ్డి, పాండురంగ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, గోరటి శీను, శ్రీకాంత్, నానియాదవ్, పుట్ట శేఖర్, భాస్కర్, ఎజాజ్, కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభం



**మక్తల్‌టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని మంతన్‌గౌడ్ గ్రామంలో సీసీరోడ్, మినీ బ్రిడ్జి పనులను మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాధాలక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్ పూజా కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించడం జరిగింది. మంతన్ గౌడ్ గ్రామంలో సీసీ రోడ్ అవసర నిమిత్తం చెప్పగానే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నాలుగు కోట్ల 25 లక్షలు మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలాల్ కృష్ణయ్యగౌడ్, మాజీసర్పంచ్ అశోక్ గౌడ్, రాములు, పాలకృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు ఎం.కురు మూర్తి, సుదర్శన్ గౌడ్, రామచంద్ర గౌడ్, నరేందర్ రెడ్డి, శంకర్, ఎల్.చందర్, డబ్బా శివప్ప, ఎం. రాజు, దాసరి శ్రీనివాసులు, రంజిత్ గౌడ్, కుమ్మరి రాములు, బుగ్గప్ప, ఎద్దుల వెంకటేష్ ఏఈ అరుణ్ కుమార్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు

**వంగూరు, నవంబర్ 14 ప్రభాతవార్త:** డీలర్లు రైతులు సాగుచేసిన పంటలకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచి నాణ్యమైనవి అందించాలని నాసిరకమైన విత్తనాలను అందించి రైతులను మోసం చేయవద్దని జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్‌రావు హెచ్చరించారు. శుక్రవారం వంగూరు మండలంలోని అగ్రి ఇన్‌పుట్ డీలర్లతో జిల్లావ్యవసాయ అధికారి యశ్వంత్‌రావు సమావేశం నిర్వహించి ముఖ్యమైన సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని సూచిం చారు. స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, అనధికారిక, నకిలీ విత్తనాలను, పురుగు మందుల విక్రయాన్ని నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు కేవలం పాస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయించాలని, ధరలు, లైసెన్స్ వివరాలను స్పష్టంగా నిర్వహించాలని పేర్కొ న్నారు. రబీ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలన్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, గోదాములను పరిశీలించారు. ఎరువుల లభ్యత, నిల్వ పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు.సీజన్‌కు సరిపడిన ఎరువులనిల్వను డీలర్లు తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ పర్యటన ద్వారా రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు సమయానికి అందేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్


విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బాలుర బీసీ వసతి గృహంలో గురువారం విద్యార్థులను కొట్టిన విషయం గురించి విచారించేందుకు తహశీల్దార్ ఇబ్రహీం, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా హాస్టల్ వార్డెన్ వ్యవహరిస్తున్నారని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తహశీల్దార్ ఇబ్రహీం హెచ్చరించారు. తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి సురేష్, కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌రామరాజు,గోరటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, నానియాదవ్, దున్న భాస్కర్, భరత్‌రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్నసురేష్ తదితరులు ఉన్నారు.

## భూత్పూర్‌కు చేరిన తెలంగాణ న్యాయవాదుల పాదయాత్ర

**భూత్పూర్, నవంబర్ 14,ప్రభాతవార్త :** న్యాయవాదుల హక్కుల చట్టంను తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూజోగులాంబ గద్వాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలమూరు ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు ఈ నెల 9న అలంపూర్ నుంచి ఆరంభమైన చలో హైదరాబాద్ న్యాయవాదుల పాదయాత్ర ఐదో రోజున శుక్రవారం భూత్పూర్‌కు చేరుకుంది. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 900మంది న్యాయవాదులు ఈ పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు తెల్పడంతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.పాదయాత్రకు భూత్పూర్ జాతీ య రహదారి కూడలిలో జిల్లా న్యాయవాదులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటు పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు.భూత్పూర్‌లో స్వాగతశిబిరానికి ఎమ్మెల్యేలు గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనంతరెడ్డి,మాజీ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డితో పాటు ఇతరన్యాయవాదులు ఎన్‌పివెంకటేష్,శశి,కృష్ణ,శర్మ,సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, గోపాలకృష్ణ, శంకర్‌గౌడ్,మందడి సరోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

**దామరగిద్ద, నవంబరు 14 ప్రభాతవార్త :** ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ, ఆయిల్ ఫెడ్, దామరగిద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆధ్వర్యంలో చైర్మన్, డైరెక్టర్లకు, రైతులకు ఆయిల్ ఫామ్ ,ఉద్యా నపట్టు పరిశ్రమ శాఖ అందిస్తున్న రాయితీ పథకాల గురించి దామరగిద్ద రైతువేదికలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ జిల్లా అధికారి సాయిబాబా మాట్లాడుతూ రైతులు రెగ్యులర్ పంటలతో పాటు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారిస్తే మంచి లాభాలను అర్జించవచ్చని ప్రతి మండలంలో 100ఎకరాలు ఆయిల్ పామ్ సాగు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎకరాసాగు చేస్తే అంతర పంటలు, నిర్వహణ కోసం సంవత్సరానికి 4200 రూపాయలు సబ్సిడీరూపంలో రైతు బ్యాంక్ అకౌంట్ నాలుగు సంవ త్సరాల వరకు ప్రభుత్వం రాయితీ అందిస్తుంది. అలాగే ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలు మామిడి,బత్తాయి,దానిమ్మ, అవకాడో, డ్రాగన్ ఫ్రూట్‌వంటి తోటపం టలు మరియు కూరగాయ నారు మొక్కలపై సబ్సిడీ వివరాలను రైతులకు వినోద్ కుమార్ వివ రించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎస్ఎ చైర్మన్‌పుట్టి ఈదప్ప, డైరెక్టర్లు, మండల రైతులు, జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి సాయిబాబా , డీసీసీబీ అసిస్టెంట్ రిజిస్ట్రర్ రాంగోపాల్ ,మక్తల్ క్లస్టర్ ఉద్యానశాఖ అధికారి రామకృష్ణ, విస్తరణ అధికారి వినోద్ కుమార్, ఆయిల్‌ఫెడ్ డిఎం వెంకటేష్ ,ఫీల్డ్ ఆఫీసర్స్ నవీత,జ్యోతి, ప్రియ, ఏఈఓలు అజయ్, గోపాల్ రైతులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్తోనే సాధ్యం


మాట్లాడుతున్న టిఎమ్మార్పీఎస్ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 14 ప్రభాతవార్త :** మాదిగల సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఎస్సీరిజర్వేషన్ వర్గీకరణ దేశంలో మొట్టమొదటిసారిగా చేసిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం అని టి ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మాదిగల ముందు తరాల భవిష్యత్తు కోసం ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం వలన మాదిగ విద్యార్థులు మొదటి సారి ఉన్నత విద్యలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక డాక్టర్, ఇంజనీరింగ్ తదితర సీట్లు పొందడం జరిగిందని టిఎమ్మార్పిఎస్ నాయకులుఅన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి రేవంత్‌రెడ్డి మాదిగలకు చేసిన మేలుకు బదులుగా జూబ్లీహిల్ ఎన్నికల్లో మాదిగలు కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించారని ఇది ప్రజాస్వామ్య విజయంఅని అన్నారు. వేదిక సదస్సులో జరిగిన కార్యక్రమంలోపూలే అంబేడ్కర్ జాతర, టిఎమ్మార్పీఎస్ నాయకులుబోయపల్లి నర్సింలు,రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజు మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు ఎనుముల వెంకట స్వామి మాదిగ, ఆంజనేయులు, కిందింటి కేశవులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**భూత్పూర్,నవంబర్ 14,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శుక్రవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వం నుంచి మంజూరైన 22మంది మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ అందించిన స్కూల్ షూస్‌ను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ కిషన్‌నాయక్,మున్సిపల్‌కమిషనర్ నూరుల్ నజీబ్ తో పాటుపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెంద్యాల పద్మ,మండలకాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు హరియానాయక్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి,జిల్లాకాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ఇతరనాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప,కెంద్యాల రాజేశ్,మట్టి ఆనంద్,మల్లేష్,కొరె పవన్,మశ్చేందర్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలకు వంట సామాగ్రి అందజేత

**ధన్వాడ, నవంబరు 14 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా సరిపడైన మధ్యాహ్న భోజనం వంట సామాగ్రిని శుక్రవారం పాఠశాల అధ్యాపక బృందం వంట సామాగ్రిని అందించారు.ఎన్నో ఏండ్లుగా పాడైపోయిన వంట సామాగ్రితో వంటలు చేయడం వల్ల ఇన్నాళ్లు ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా వంట సామాగ్రి అందించడంతో ఆసమస్య తీరింది. ఇంఛార్జి ప్రిన్సిపల్ వైశాలి, ఉపాధ్యాయులు ఇందిరా, ఫర్జానా బేగంలకు వంట సామాగ్రి అందించారు.

## విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుంది

### ◆ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి


విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, నవంబరు14 ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదువుకోడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు కోజెంట్ కంపెనీ సహకారంతో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్కూల్ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో చదువుకునే పిల్లలకు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యా ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలం అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, తాహసిల్దార్ దీపికారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఎంఈఓబలరాం, సోమనాథ్, నాయకులు అంజన్ కుమార్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గద్దె గూడెం పూర్ణిత, కోన రాజశేఖర్, జవహర్, కోజెంట్‌ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న స్టేట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి

**సమాచార హక్కు చట్టం ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెంచి..**
**పారదర్శక పాలనను అందించేందుకు రూపొందించబడింది**
**స్టేట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి**

**నారాయణ పేట, నవంబరు 14 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆర్టీఐ అవగాహన సదస్సులో కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి,పీవీ శ్రీనివాసరావు,మోసినా ఫర్వీన్ పాల్గొని పీఐఓలు, ఏపీఐఓలకు చట్టంపై మార్గదర్శనం ఇచ్చారు. జిల్లాకు చేరుకున్న కమిషనర్లకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ అదనపు కలెక్టర్లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం ప్రజాస్వామ్యానికి బలాన్నిచ్చే సాధనమని పేటలో పెండింగ్ కేసులు తక్కువగా ఉండటం అభినందనీయమన్నారు. పీఐఓలు దరఖాస్తులను మొదటి స్థాయిలోనే పరిష్కరిస్తే అప్పీలు పెరగవని సూచించారు. ఆర్టీఐలో అడిగే సమాచారం స్వయంగా ఇవ్వాల్సిన సమాచారం అనే రెండు రకాలున్నాయని చట్టంలోని సెక్షన్లను పూర్తిగా అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాచారకమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం కలిగించడంలో ఆర్టీఐ కీలకమని, ప్రతి కార్యాలయంలో పీఐఓవివరాలు, 4(1)(బి) ప్రకటన తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, బ్రహ్మాస్త్రం వంటిదైన ఆర్టీఐ చట్టాన్ని అధికారులందరూ కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కమిషనర్ మోసినా ఫర్వీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అప్పీల్స్ పరిష్కారానికి కమిషన్ తీవ్రంగా కృషి చేస్తున్నదని, దరఖాస్తులను బదిలీ చేసే విషయంలో అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. సమాచారం ఇవ్వగలిగే శాఖ నుంచే జవాబు ఇవ్వాలని,సెక్షన్ 11,12 అమల్లో కీలకమని వివరించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీఐ కేసుల పరిష్కారం వేగవంతంగా జరిగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్లు పెండింగ్ కేసులపై విచారణ జరిపి తగుఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, ఆర్డీఓ, డీఎస్పీ అన్ని శాఖల అధికారు, పీఐఓలు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు

## రాష్ట్రస్థాయి క్రీడలలో ప్రతిభ కనబరిచిన అక్క తమ్ముళ్లు


అక్కా తమ్ముళ్లను అభినందిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :** నీలి నందిని, 2017 సంవత్సరంలో విశ్రాంత పీఈటి బి.గోపాలం దగ్గర 9 క్రీడాంశాలలో మెరుగైన శిక్షణ పొంది, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో 2017లో నాలుగో తరగతిలో ప్రవేశం పొంది, అక్కడ కోచ్ ల ద్వారా ఫుట్బాల్ క్రీడలయందు శిక్షణ పొంది రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడలలో అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, 2021లో బీహార్ పాట్నాల్లో సబ్ జూనియర్స్ ఫుట్బాల్ క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినది. 2022లో రాజస్థాన్ జైపూర్‌లో జరిగిన జూనియర్స్ బాలికల ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించినది. 2023లో కర్ణాటక బెంగుళూరులో జరిగిన జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని ప్రశంసా పత్రం పొందినది. 2024 ఢిల్లీలో జరిగిన స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఇంటర్నేషనల్ ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించినది. ప్రస్తుతము అకింపేట క్రీడా పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతూ, అక్టోబర్ 22 నుండి 24 వరకు సంగారెడ్డిలో జరిగిన 19 సంవత్సరాల లోపు స్కూల్ గేమ్స్ ఫుట్బాల్ క్రీడలలో పాల్గొని ప్రతిభ చాటి, 5వ సారి జాతీయస్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికై, ఈ నెల చివర్లో మణిపూర్ లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటుంది. ఈ నెల 14న క్రీడా పాఠశాలకు పంపుటకు కృషిచేసిన విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆశీర్వాదం పొందుటకు వచ్చిన సందర్భముగా ఆయన చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని, నీలి నందినిని ఘనంగా సన్మానించి, అభినందించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. అలాగే నీలి శివను 2019లో క్రీడా పాఠశాలకు సంబంధించిన క్రీడ అంశాలలో శిక్షణ పొంది, 2019లో కరీంనగర్ క్రీడా పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశం పొందినాడు. అక్కడ జిమ్నాస్టిక్స్ క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, 2021 నుండి రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలలో పాల్గొంటూ, 2024లో జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడలకు ఎంపికై చెన్నైలో జరిగిన క్రీడలలో పాల్గొన్నారు. ఈ నెల 1 నుండి 2 వరకు వరంగల్లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్ 19 ఇయర్స్ విభాగంలో జిమ్ నా స్టిక్స్ ( ఆక్రో బాటిక్స్) క్రీడలలో క్రీడా పుణ్యతను ప్రదర్శించి ప్రథమ స్థానం పొంది, జాతీయస్థాయి జమున స్టిక్స్ క్రీడలకు ఎంపికై ఈ నెల చివర్లో ఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటాడు. చిల్డ్రన్స్ డే సందర్భంగా విశ్రాంత పీఈటి బి.గోపాలం అక్క తమ్ముడు అయినా నీలి నందిని, నీలి శివ ను ఘనంగా సన్మానించి అభినందించి, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ఎదగాలని ఆశీర్వదించి, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. నీలిగిరి మాట్లాడుతూ విశ్రాంత పిఈటి బి. గోపాలం కృషి ఫలితంగా నా కూతురు నందిని, నా కొడుకు శివ క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది, జాతీయ స్థాయి క్రీడలలో అక్క తమ్ముడు రాణిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, బి.గోపాలం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి


జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించిన దృశ్యం

**లింగాల, నవంబరు 14 ప్రభాతవార్త:** ప్రథమ భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, రామచంద్రయ్య, శేఖర్, రమేష్, వసంత్ కుమార్ యాదవ్, సురేష్, ధరంసింగ్, శివ కుమార్, శ్రావణ్ కుమార్, చిన్నయ్య, శశికళ, కవితా రాణి, మహేశ్వరి, సుజాత, షమీం బేగం, యాదమ్మ, ఫరహానా బేగం, సిడిపిఓ దమయంతి, సూపర్ వైజర్ గిరిజ, సునీత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెబ్బేర్, నవంబరు 14 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధి లో గల మాంటిస్సోరి హైస్కూల్‌లో భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం నెహ్రూకు సంబంధించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుతులు ప్రధానం చేశారు. వాటితో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డి.రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులుచదువుతో అన్నిరంగాలలో రాణించాలని సూచించారు.

**ఇటిక్యాల నవంబర్ 14, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధులు భారతదేశ తొలి ప్రధానమంత్రి జవ హర్ లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి చౌరస్తాలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్యామ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మెడికల్ మద్దిలేటి, పోతురాజు సోమనాద్రి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, హుస్సేన్, యువరాజు, వెంకటన్న, రాజశేఖర్, అంజి, నారాయణ, కృష్ణ, సిరాజ్, బిసిరెడ్డి, బీసన్న, తిమ్మప్ప గౌడు, నరసింహ, గిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో:** చిన్నారులు అంటే మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చాలా ఇష్టమని ఎర్రవల్లి సరస్వతి టెక్నో పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం బాలలదినోత్సవం పురస్కరించుకొని మండల పరిధి లోని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి జవహర్ లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి చిల్డ్రన్స్‌డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కారక్రమం లో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీని వాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్ ,వైస్ ప్రిన్సిపల్ మహిమశ్రీ, ఉపాధ్యాయులు ఆంజనేయులు,నాగరాజు,సురక్షిని,సుమయ,లావణ్య,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియాంక,లాలు,నరేంద్ర విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ధన్వాడ, నవంబరు 14 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని మందిపల్లి యూపీఎస్‌లో శుక్రవారం పండుగ వాతావరణంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. చిన్నారుల ప్రదర్శనలు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. తరువాత విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రావణి, అనితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రచార జాతాలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు

**అమరచింత నవంబర్ 14, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈనెల 15నుండి 21వరకు గద్వాల నుండి ప్రారంభమై కొత్తగూడెం వరకు నిర్వహించే బస్సు జాతాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత పట్టణంలోని సిపిఐ జండా కట్ట వద్ద స్థానిక సిపిఐ నాయకులతో కలిసి ఆయన ముగింపు ఉత్సవాలకు సంబంధించిన సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 1925డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారతదేశం లో జరిగిన స్వతంత్ర పోరాటంలో అలాగే తెలంగాణ పోరాటంలో వీరోచితంగా పోరాడి చరిత్ర సృష్టించింది అన్నారు. ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాలను ప్రజలను సమీక రించి పోరాటంలో అగ్ర భాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే అని అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల పోరాట చరిత్ర ఈ దేశ ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 నుండి 21 వరకు రాష్ట్రంలో మూడుప్రచార జాతులు నిర్వహిస్తున్నామన్నారు అందులో భాగంగానే గద్వాలజిల్లాలో ప్రారంభమై ఆత్మకూరు అమరచింత కు నేడు ఆరు గంటలకు చేరు కుంటుందన్నారు.ఇక్కడే బహిరంగసభ నిర్వహిస్తున్నామని ప్రజా స్వామ్యవాదులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, కూలీలు,పార్టీ కార్యకర్తలు,అన్నివర్గాల ప్రజలు ప్రతిఒక్కరు ఈ బస్సు జాతాను, సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి ఏ రవీందర్, మాజీపట్టణ కార్యదర్శి ఏ భాస్కర్, శ్యాం సుందర్, ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి ఎండికుతుబ్, లక్ష్మీ నారాయణ తోపాటు పలువురు సిపిఐ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న గింజలను ఎండబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

**లింగాల, నవంబరు14 ప్రభాతవార్త:** రైతులు పండించిన మొక్కజొన్న గింజలను ఎండబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని వ్యవసాయాధికారి అనిల్ కోరారు. శుక్రవారం లింగాల మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి అనిల్ మాట్లాడుతూ రైతులు పండించిన మొక్కజొన్నను పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. మొక్కజొన్న గింజల్లో తేమ శాతం 14శాతం కంటే తక్కువ ఉండే విధంగా కొనుగోలు కేంద్రానికి తేవాలని రైతులకు కోరారు. అధిక తేమ శాతం ఉండడం వల్ల ధాన్యం చెడిపోయే అవకాశం ఉందని, ఎండబెట్టి జాగ్రత్తలు తీసుకొని కొనుగోలు కేంద్రానికి తెచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. రైతులకు కొనుగోలు కేంద్రంలో సక్రమంగా సౌకర్యాలు కల్పిస్తున్నారా లేదాఅని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శివానంద్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టీ-షర్టుల పంపిణీ

**ధన్వాడ, నవంబరు 14 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడలపై ఆకర్షణ పెంచే ప్రయత్నం జరిగింది. శుక్రవారం స్థానిక దాత జీవీఆర్ మొత్తం 41 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ టీ–షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీఆర్ మాట్లాడుతూ,విద్యార్థులు పాఠాల్లోనే కాకుండా క్రీడల్లోనూ సమానంగా చురుకుగా ఉండాలి. క్రీడలు శారీరక–మానసిక ఆరోగ్యానికి బలాన్ని ఇస్తాయి. మీరు గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి"అని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు. గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని స్థానికులు ప్రశంసించారు.

## వరి రైతులకు నేరుగా వడ్ల బస్తాలు ఇవ్వాలి

**నారాయణ పేట, నవంబరు 14 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు సరిపడా ఖాళీ సంచులు అందుబాటులోఉంచాలని కోరుతూ కలెక్టర్ ఏఓ శ్రీధర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కల్లాల వద్ద రైతులకు ఖాళీ సంచులు ఇవ్వకపోవడం వల్ల రైతులు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందని తెలిపారు. రైతులభారం తగ్గించే విధంగా కల్లాల నుండి కొనుగోలు కేంద్రాలవరకు ధాన్యం తరలించేందుకు అవసరమైన సంచులు ముందుగా రైతులకు ఇవ్వాలని ఆయన కోరారు. గతంలో కొన్ని కొనుగోలు కేంద్రాలు మిల్లర్లు కుమ్మక్కై తరుగు, తాలు పేరుతో అధిక కాంటాలు వేసి రైతులను దోపిడీ చేసిన ఘటనలను ఆయన గుర్తుచేశారు.ఇలాంటి అవకతవకలుజరగకుండా అధికారులు కేంద్రాలను రైస్‌మిల్లులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని వినతిలో పేర్కొన్నారు.కార్యక్రమంలో నర్సింహ,దస్తప్ప, మల్లేష్, హన్మంతు, బింపూర్ హన్మంతు, నరహరి, అశోక్ పాల్గొన్నారు.

## ప్రజల గొంతుకే ప్రజానాట్యమండలి

**వీపనగండ్ల నవంబర్ 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోపల్‌దిన్నె గ్రామంలో ప్రజానాట్యమండలి జనరల్ బాడి సమావేశం శుక్రవారం నాడు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజానాట్య మండలి వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి ఎండి మహబూబ్ సాని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు, పాట సభ్యత్వంతో పాటు ప్రజానాట్యమండలి విశిష్టత గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి నిత్యం ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం గొంతెత్తి పాడుతూ, ఆడుతూ తన ఆట,పాటలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తూవారి హక్కులను తెలియపరిచుటలో భాగంగా ప్రజానాట్యమండలి పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతే కాకుండా దేశమును ప్రేమించుమన్నా మంచియన్నది పెంచుమన్నా దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుజులోయ్అన్న గురజాడ అడుగుజాడల్లో ప్రజానాట్యమండలి పనిచేస్తు ముందుకుపోతుందని ఆయన కొనియాడారు.వనపర్తి జిల్లాలో ప్రజానాట్యమండలి కళాకారులు గరికపాటి రాజారావు గారి ఆశయాన్ని భుజానెత్తుకొని, సఫ్దర్ హష్మీ అమరత్వాన్ని పునికిపుచ్చుకొని వారి లక్ష్యసాధనకై ఈ జిల్లాలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రజాసాంస్కృతికోద్యమాన్ని నిర్మించడంలో ప్రతి కళాకారుడు సైనికులా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు చంద్రయ్య, ఆటోరాముడు,రాముడు, గణేష్, గురుస్వామి, నీలేష్, శివ,రాంబాబు, బొర్రెల్లిసుధాకర్,బద్రి తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం నిర్మాణానికి స్థల వివాదం

**ఊట్కూర్, నవంబరు14 ప్రభాతవార్త:** ఊట్కూరులో మినీ స్టేడియం నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు స్థల సర్వే నిర్వహించగా తీవ్ర వివాదం చెలరేగింది. అధికారులు ఎంపిక చేసిన ప్రదేశం తమ కబరస్తాన్ అని స్థానిక ముస్లింలు అభ్యంతరం తెలిపి సర్వే పనులను ఆపివేశారు. ఈ నేపథ్యంలో హిందూ సంఘాల నాయకులు కూడా ఘటనాస్థలికి చేరుకుని స్పందించారు. వారు మాట్లాడుతూ ఆ ప్రదేశం హిందూ స్మశాన వాటికగా ఎన్నేళ్లుగా వాడుకలో ఉందని, అక్కడ ఇప్పటికే పలు కులాలకు చెందిన వారి అంత్యక్రియలు నిర్వహించబడిన సమాధులు ఉన్నట్టు పేర్కొన్నారు. అందువల్ల స్టేడియం కోసం వేరే ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని కోరారు.ఈ సంఘటన స్థలంలో హిందూ సంఘాల నాయకులు వెంకటనారాయణ, భీమ్‌రాజ్,రాములు, గురునాథ్‌రావు, రమేష్, భరత్, రణవీర్, శ్రీకాంత్, మహేష్,బాలాంజనేయులు, దత్తు,రాజేష్‌పాల్గొన్నారు. అధికారులు రెండు వర్గాల అభ్యంతరాలను నమోదు చేసుకుని పైస్థాయి అధికారులకు నివేదించనున్నట్లు తెలిపినట్లు సమాచారం.

# కాంగ్రెస్ గెలుపు సంబరాలు






**వెల్దండ, నవంబర్ 14 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన నవీన్‌యాదవ్ గెలుపుపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల బస్ స్టేజి సమీపంలో పెద్ద ఎత్తున బాణాసంచ కాల్చి స్వీట్స్ పంచిపెట్టి నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రషీద్, శ్రీనివాస్, శ్రీనివాస్‌యాదవ్, శంకర్‌నాయక్, హరికిషన్ నాయక్, పుల్లయ్య, లాలునాయక్, పురుషోత్తం చారి, భరత్‌గౌడ్ తోపాటు తదితరులు ఉన్నారు.

**ధన్వాడలో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకొని ధన్వాడలో శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరటి రామచంద్రయ్య, జుట్ల ఆనంద్ కుమార్, కేంచే నరేం దర్, రెహమాన్ ఖాన్, వెంకటపురం రాముగౌడ్, నరేందర్‌గౌడ్, నీరటిబాబు, కురువ మల్లేష్, స్పీకర్ లక్ష్మయ్య, యూసుఫ్ ఖాన్, చిట్టెం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**మద్దూరులో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధిం చడంతో మద్దూరు పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరిపారు. కార్యక్రమంలో మండల పిఎసిఎస్ గూళ్ళ నరసింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల మహేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, కుక్కల బాలరాజ్, అశోక్‌గౌడ్, అనిల్‌నాయక్, రామకృష్ణ చారి, హుస్సేన్ పాల్గొన్నారు.

**లింగాలలో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతోలింగాల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు రాజాలు, కుర్వ శ్రీశైలం, బుడ్డయ్య, సర్రాం రాజు పాల్గొన్నారు.

**పెబ్బేర్‌లో:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ విజయం సాధించడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. అగ్రికల్చర్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకటేష్ సాగర్, సురేందర్‌గౌడ్, దయాకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, టి.రాములు, సీతయ్యగౌడ్, యూత్‌కాంగ్రెస్ నాయకులు శివ, మండల అధ్యక్షులు రాజేష్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని విజయోత్సవాలను విజయవంతం చేశారు.

**ఇటిక్యాలలో:** జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండల పరిధిలోని ఎరవల్లి చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ జోగుల రవి. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి. పోతురాజు సోమనాద్రి తదితరులు కలిసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, హుస్సేన్, ఆదాము, యువరాజు కృష్ణ సిరాజ్, భాస్కర్, బీసీ రెడ్డి తిమ్మన్న, బిచ్చుపల్లి, గిరి తదితరులు ఉన్నారు.

**నారాయణ పేటలో:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల మెజారిటీతో ఘనవిజయం సాధించడంతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం.డి.సలీం, మాజీ చైర్మన్లు సుధాకర్, సరాఫ్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మైనారిటీ సెల్ నాయకులు మహిమూద్ ఖురేషి, రహమాన్ చాంద్, యూసూఫ్ తాజ్ పాల్గొన్నారు.

**చిన్నంబావిలో :** హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

**ఊట్కూర్‌లో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొంది పార్టీ గెలుపు ఖాయమయ్యాక ఊట్కూర్ మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, కొక్కు లింగం తదితర నాయకులు పాల్గొన్నారు.






## నేడు జడ్చర్లలో సదర్ ఉత్సవాలు

**- హాజరుకానున్న ఎంపీ అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు**

**జడ్చర్ల, నవంబర్ 14, ప్రభాతవార్త:** జడ్చర్లలో శనివారం సదర్ ఉత్సవాలు నిర్వహించ నున్నట్లు సదర్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకుముఖ్య అతిథులుగా ఎంపీఅరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఎర్ర శేఖర్, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , ఎంపీ అనిల్ కుమార్ , జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఇతర పుర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు

**జడ్చర్ల, నవంబర్14, ప్రభాతవార్త:** బాదేపల్లి పట్టణంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంథాలయంలో శుక్రవారం నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ముఖ్య అతిథి కాలువ కల్వ రామిరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని దేశభక్తిని పెంపొందించుకోవాలి దేశ భక్తి జాతీయభావాలతో పెంపొందించుకున్నప్పుడే ఉత్తమ పౌరు లుగా తయారవుతారని చెప్పారు. విద్యార్థులు నెహ్రూను స్ఫూర్తి తీసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారినిలక్ష్మి, కమిటీసభ్యుడు ఎండి సలీం, ఉమంతల మహేశ్వర్, రాఘవేంద్ర, గోనెల రాధాకృష్ణ వెంకటేష్‌గౌడ్, బుచ్చి లింగం, చంద్రశేఖర్, లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు.

## విద్య ద్వారానే ప్రజల జీవితాల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారానికి ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటుందని, మీపై పెట్టుకున్న కలలను నిజం చేయడానికి ప్రతి నిమిషం ప్రతిక్షణం తపస్సు లాగా చదువుకొని మీలక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నూతన పాఠశాల భవన నిర్మాణం కోసం కృషి చేసిన సందడి దేవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి నిర్మించిన అరబిందో ఫార్మసీ ఫౌండేషన్ చైర్మన్ కె నిత్యానందరెడ్డి ,డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సదానంద రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ మట్టిలో మాణిక్యాల రాణించి విద్యార్థులు తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు గుర్తింపు తేవాలన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థలదాత పుట్టా వెంకట్‌రెడ్డి, గొప్పసత్యనారాయణ లను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మాజీసర్పంచ్ అమృత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, సందడి ప్రతాప్ రెడ్డి, కాంట్రాక్టర్ మల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి, అమికే భగవంతుగౌడ్, రాగి మధుసూదన్ రెడ్డి, నీలం రామకృష్ణ, అబ్బ కర్ణాకర్, తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలప్ప, ఎంఈఓ రఘునందన్ శర్మ, హెచ్ఎం తిరుపతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణ పేట, నవంబరు 14 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్ ఉత్సాహ వేతనాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ప్రకటించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ, 10వ తరగతి బి.సి.విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి విద్యార్థులు తమ వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ ఈ-పాస్ డాట్ సిజిజి.జిఓవి.ఇన్ లో నమోదు చేసి 15 రోజుల్లోపు అప్లికేషన్‌ను సమర్పించాలి. అర్హులైన విద్యార్థులు బోనఫైడ్, సర్టిఫికెట్లు బ్యాంక్ ఖాతా వివరాలు ఆదాయ పత్రాలు, కుల ధృవీకరణ పత్రాలను అప్లోడ్ చేయాలి. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి వార్షికంగా రూ.4000/ఉత్సాహ వేతనం అందజేయబడుతుంది. దరఖాస్తులో ఆధార్ కార్డు, ఫోటో, విద్యార్థి బ్యాంక్ పాస్‌బుక్ తల్లి తండ్రి జాయింట్ అకౌంట్ కాపీ జత చేయాలన్నారు. 70% హాజరు విద్యా ప్రగతి వంటి ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. దరఖాస్తు ప్రక్రియలో సమస్యలు ఎదురైతే జిల్లా బీసీ శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రయోజనం పొందాల్సిన ప్రతి విద్యార్థి సమయానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అధికారుల విజ్ఞప్తి చేశారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలి

**◆ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతన శిక్షణ శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**జడ్చర్ల, నవంబరు 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం గొల్లపల్లిలోని శ్రీలలితాంబిక తపోవనం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) ఉపకార వేతన శిక్షణ శిబిరాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. శిక్షణా కేంద్రంలో ట్రేనర్స్ ఫసియుద్దీన్, శ్యాంసుందర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యా వాలంటీర్లతో ఎమ్మెల్యే మాట్లాడి, శిబిరంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, శిక్షణ పద్ధతులను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణులు కావాలని, వచ్చే నాలుగు సంవత్సరాల పాటు ప్రభుత్వం అందించే ఉపకార వేతనం విద్యార్థులు పొందే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ ప్రత్యేక శిక్షణ పొందుతున్న విద్యార్థులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని" ఆయన సూచించారు. శిబిరం నిర్వహణకు సహకరించిన గొల్లపల్లి శ్రీలలితాంబిక తపోవనం దేవాలయ అధ్యక్షులు జి.భాస్కర్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శ్రీ లలితాంబికా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కోఆర్డినేటర్ సోంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రెజ్లింగ్‌లో సత్తా చాటాలి

**◆ పియు వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్**

**◆ సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్సిటీ రెజ్లింగ్ ఉమెన్స్ విభాగంలో ఎంపికలు**

**మహబూబ్‌నగర్, నవంబరు 14 ప్రభాతవార్త:** రెజ్లింగ్‌లో యూనివర్సిటీ సత్తా చాటాలని పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ క్రీడాకారులకు సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం క్రీడా విభాగం అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్‌ఆల్ ఇండియా ఇంటర్సిటీ రెజ్లింగ్‌ఉమెన్స్ విభాగంలో పాలమూరు యూనివర్సిటీలో ఎంపికలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ॥ శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొ॥ పూస రమేష్ బాబు హాజరై క్రీడలను తిలకించి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ రెజ్లింగ్ అసోసియేషన్ సెక్రెటరీ రవికుమార్, పిడి రెజ్లింగ్ కోచ్ పి.శ్రీనివాస్, ఎస్‌జిఎఫ్ అసిస్టెంట్ సెక్రెటరీ నారాయణపేట డిస్టిక్ ఏం.నరసింహారెడ్డి, పీడి శ్వేత పాల్గొన్నారు. అలాగే ఇందులో గెలుపొందిన క్రీడాకారులు యూనివర్సిటీ ఆఫ్ కోట రాజస్థాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో మూడోస్థానంలో నిలిచిన సిపిఎస్ ఊట్కూర్ విద్యార్థులు

**ఊట్కూర్, నవంబరు 14 ప్రభాతవార్త :** ఉట్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సీపీఎస్ పాఠశాల మరోసారి తమ ప్రతిభను నిరూపించింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తృతీయ స్థానాన్ని సాధించారు. పాఠశాల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగిన ప్రతి పోటీ దశలో సిపిఎస్ విద్యార్థులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడం గమనార్హం. ప్రాథమిక దశలో నిర్వహించిన పాఠశాల స్థాయి క్విజ్ పోటీలో మొదటి స్థానాన్ని దక్కించుకున్నఈ విద్యార్థులు, అనంతరంజరిగిన కాంప్లెక్స్ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రదర్శనతో ప్రథమ స్థానాన్ని సాధించారు. మండల స్థాయి పోటీల్లో కూడ సిపిఎస్ విద్యార్థులే ఆధిపత్యం చూపి ప్రథమ స్థానం సాధించడం ద్వారా జిల్లా స్థాయిలో జరిగే ప్రధాన పోటీలకు అర్హత పొందారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ ఫైనల్ క్విజ్ పోటీల్లో మొత్తం 13 మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభావంతులైన వీరి మధ్య జరిగిన సవాల్‌లో సిపిఎస్ ఊట్కూర్ పాఠశాల విద్యార్థులు చురుకైన సమాధానాలు, సబ్జెక్టుపై పట్టు, బృందసమన్వయం, సమయపాలన వంటి అంశాల్లో మెరిసి మూడో స్థానాన్ని సంపాదించడం పాఠశాల గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు మరియు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ విజయానికి మార్గదర్శకులైన ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, అనిల్ విద్యార్థులను మెచ్చుకున్నారు. తమ విజయంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ మాకు ప్రోత్సాహం ఇచ్చిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మిత్రులందరికీ ధన్యవాదాలు. ఇంకా పెద్ద స్థాయికి వెళ్లి ఊట్కూర్ పేరు మరింత స్వర్ణాక్షరాల్లో నిలిచేలా కృషి చేస్తాం" అని అన్నారు.

## పరదేశీనాయుడు యాదిలో..

**● సోమశిల ఘటనకు 32ఏండ్లు.. ● అమరుడిని స్మరించుకున్న పోలీస్ అధికారులు**




పరదేశీనాయుడు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త:** సోమశిల సంఘటనలో వీరమరణం పొందిన పరదేశి నాయుడును జిల్లా పోలీసులు స్మరించుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అమరుడు పరదేశి నాయుడు చిత్రపటానికి, విగ్రహానికి అడిషనల్ ఎస్పీ రత్నం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993నవంబర్ 14న సోమశిల వద్ద జిల్లా ఎస్పీ సిబ్బంది ప్రయాణిస్తున్న ప్రభుత్వ బస్సును నక్సల్స్ ల్యాండ్ మైన్స్‌తో పేల్చిన సంఘటనలో పరదేశి నాయుడుతోపాటు 8 మంది సిబ్బంది వీరమరణం పొందారని, ఈ ఘటనకు నేటితో 32ఏళ్లు పూర్తైందన్నారు. విపరీత దుఃఖం ఇప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆ సంఘటన పోలీస్ వ్యవస్థలో కలిగించిన బాధాకరమైన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ రమణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజు, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, వుమెన్స్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డులో కూరుకుపోయిన వాహనం

### గుంతల మయంగా మారిన మక్తల్ - నారాయణపేట రోడ్డు

**మక్తల్ టౌన్, నవంబరు14 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో నారాయణపేట చౌరస్తా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో ఉన్న నారాయణపేట కు వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది. ఇదే రోడ్డుపై జిల్లా అధికారులు ఎన్నోసార్లు వచ్చి వెళ్లినా చూసి చూడనట్టు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ దారిలో వెళ్ళుతున్న వాహన దారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజు ఈ దారిలో ఇసుక, కంకర వంటి వెళ్తున్న లారీలు, టిప్పర్లు ప్రతిరోజు వెళ్లడం ద్వారా నారాయణపేట మక్తల్ రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది. ఆర్టీసీ బస్సులో వెళ్లే ప్రయాణికులు మహిళలు పూర్తిగా గుంతల మయంగా ఉండడంతో నారాయణపేట బస్సు ఎక్కాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విషయంలో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్లు కూడా రోడ్డు పూర్తిగా అధ్వానంగా ఉండడంతో బస్సులు పూర్తిగా దెబ్బతింటున్నాయని డ్రైవర్లు తెలియజేస్తున్నారు. ఇటీవలే వర్షాకాలంలో ఇదే ప్రాంతం వద్ద ఎన్నోసార్లు రోడ్డు మరమ్మతులు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. వాహనం కూరుకుపోయిన ప్రాంతం వద్ద శాశ్వత పరిష్కారం కావాలంటే అధికారులు సిసి రోడ్డు నిర్మాణం చేపడితే బాగుంటుందని పట్టణవాసులు కోరుతున్నారు.




కూరుకుపోయిన లారీ

## జంతు సంరక్షణ చట్టాల అమలుకు చర్యలు

**● జంతువుల సంరక్షణ అందరి బాధ్యత**

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్14 ప్రభాతవార్త:** జంతు సంరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేసి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌పీసీఏ సభ్యులు, పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు, మున్సిపల్ మరియుపోలీసు శాఖల ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కలిసి జంతు సంక్షేమంపై జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జంతు సంక్షేమ కార్యక్రమాల అమలు, జంతువుల అక్రమ రవాణా నిరోధం, వధశాలలు మరియు పశువుల మార్కెట్లలో సౌకర్యాల మెరుగుదల, తాగునీటి ఏర్పాట్లు, జంతు ఆశ్రయాల నిర్మాణం, అలాగే అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీలలో ఎబీసీ కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్ మాట్లాడుతూ జంతువులపై హింస జరగకుండా ప్రభుత్వం రూపొందించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల్లో జంతువుల పట్ల దయ, కరుణ పెంపొందించేందుకు పాఠశాలల్లో ప్రత్యేకఅవగాహన తరగతులు నిర్వహించాలని విద్యాశాఖను ఆదేశించారు. జంతువులను వాహనాల్లో రవాణా చేసే సమయంలో గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాహన పరిమితికి లోబడి రవాణా చేయరాదని స్పష్టం చేశారు. ఆవులు, దూడలు, గేదెలను వధించడం పూర్తిగా నిషేధమని గుర్తుచేశారు. పశువుల రవాణాపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ప్రత్యేకతనిఖీలు నిర్వహించాలనిసూచించారు. జంతువులు, పక్షులకు, ఎవరైనా హాని చేస్తే జంతు హింస నివారణ చట్టం, ప్రకారం శిక్షలుతప్పవని జిల్లా కలెక్టర్ తెలిపారు. జంతువులకు ఆహారం, తాగునీరు అందించడం, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం బాధ్యత అన్నారు. తెలకపల్లి, అచ్చంపేట, బిజినపల్లి సంతల్లో జంతువులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకుఆదేశాలు జారీచేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, సిపిఓ సుజాత, డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, సెక్టోర్ల అధికారి బడపటి వెంకటయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**భూత్పూర్, నవంబర్ 14, ప్రభాతవార్త:** భారత తొలి ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం 14 నవంబర్‌ను ఆయా పాఠశాలల చిన్నారులు ఘనంగా నిర్వహిస్తారు. ఇదే క్రమంలో శుక్రవారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని పాఠశాలల విద్యార్థులు బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, సిద్ధయ్యపల్లి, న్యూ ఎరా టాలెంట్ స్కూల్, ఠాగూర్ మెమోరియల్ స్కూల్, సాహితీ హైస్కూల్, వివేకానంద విద్యాలయంతో పాటు తాటికొండ జెడ్పీహెచ్ఎస్, పోతులమడుగు, వెల్కిచర్ల, మద్దిగట్ల, కరివెన, కొత్తూర్, తాటి పర్తి, హస్నాపూర్, అన్నాసాగర్, కొత్తమొల్గర, పాతమొల్గర, భట్టుపల్లి పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో చిన్నారులకు ఆటల పోటీలు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు పంచి పెట్టారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినచిన్నారులకుమెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. భూత్పూర్ సాహితీ హైస్కూల్‌లో నిర్వహించిన బాలల వేడుకలో మండల విద్యాధికారిణి ఉషారాణి పాల్గొన్నారు.

**ఆత్మకూర్ నవంబర్ 14, ప్రభాతవార్త:** భారతదేశ మొట్టమొదటి ప్రధాని దివంగత నాయకులు జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతా గంగాధర్, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా ఉపాధ్యాయ బృందం తిరుమలేష్ నసీబ్‌రాధాశాంతాతదితరులతోపాటుగా పలువురు పాల్గొన్నారు.

**వీపనగండ్ల నవంబర్ 14, ప్రభాతవార్త:** మండలం వివిధ పాఠశాలలతో పాటు తూంకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమన్ని ఘనంగా శుక్రవారం నాడు నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ బాలల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి జవహర్ లాల్ నెహ్రు చేసిన కృషి ఎంతో గొప్పదని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు తరగతి గదిలో విద్యార్థులు బాగా చదివి దేశ అభ్యున్నతికి కృషి చేసే విధంగా చదువులు కొనసాగించాలని అన్నారు. అనంతరం విద్యార్థులచేత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

**గద్వాల టౌన్‌నవంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని గల బాల భవన్ లో మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాల్యం ప్రతి చిన్నారి హక్కు అని, వారు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఎదగాలని అన్నారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలరని, ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా సురక్షితమైన జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్. పి. మొగులయ్య మాట్లాడుతూ.. .చిన్నారుల రక్షణ కోసం పలు చట్టాలు అమల్లో ఉన్నాయని, పిల్లలకు ఏ రకమైన ఆటంకం తలెత్తినా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా ఆపదలో ఉన్న బాలలు కనిపిస్తే తప్పనిసరిగా 1098 లేదా 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల సంరక్షణ, భద్రతకు సంబంధించిన అవగాహనపై చిన్న వీడియోలను ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం అనంతరం చిన్నా రులు తమ సంస్కృతికకార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సంధ్య కిరణ్మయి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ ఎన్. శైలజ, డిసిపిఓ లు నరసింహులు, దీప్తి, చైల్డ్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నారాయణ పేట, నవంబర్ 14 ప్రభాతవార్త:** భావితరాలకు మార్గదర్శకులు బాలలని, పసితనం నుంచే దేశ సంస్కృతి-సాంప్రదాయాలతో పాటు తల్లిదండ్రులు, పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్, ప్రముఖ స్త్రీరోగ నిపుణురాలు గీత విశ్వనాథ్ అన్నారు. బాలకేంద్రంలో సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో చిన్నారులతో కేక్ కట్ చేయించి పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ తరఫున చిన్నారులకు నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, విద్యాశాఖ సీనియర్‌అసిస్టెంట్ ఉదయభాను, సంగ నర్సింహులు, జ్ఞానామృత వసంత్ కుమార్, బాలాజీ జ్యువెలర్స్ బబిత బట్టడ్ తదితరులు పాల్గొన్నారు.


